# ఉప్పల్ లో ట్రాఫిక్ తీరును పర్యవేక్షించిన కమిషనర్ సుధీర్ బాబు




**ఉప్పల్, సెప్టెంబర్ 24 (ప్రజావాక్యం ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మంగళవారం ఉప్పల్ పరిధిలోని రోడ్లను స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులతో కలిసి ట్రాఫిక్ తీరును పర్యవేక్షించారు. రోడ్లమీద నీరు అధికంగా చేరిన చోట వాహనదారులు ఇబ్బందులు పడకుండా,ట్రాఫిక్ జాములు వంటి వాటిని మెరుగుపరచడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉప్పల్ నుంచి బోడుప్పల్ వరకు గల రోడ్లను కమిషనర్ స్వయంగా పరిశీలించి రోడ్ల పరిస్థితిని సమీక్షించారు . నిండు వర్షంలో కూడా రోడ్ల మీద ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

# ట్రాఫిక్ సిబ్బందికి రాచకొండ సీపీ అభినందనలు



ట్రాఫిక్ సిబ్బందికి సూచనలు చేస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఉప్పల్: భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉప్పల్ రహదారులపై పర్యటించి ట్రాఫిక్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో వాహనదారులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఉప్పల్ చౌరస్తా నుంచి బోడుప్పల్ వరకు రోడ్లు, ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షంలోనూ రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్ధతతో పని చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

# జోరు వర్షం.. రహదారులు జలమయం



బోడుప్పల్ కాలనీలో ..



నాచారం: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద ..



రామంతాపూర్ చర్చికాలనీలో నిలిచిన నీరు



ఉప్పల్ కూడలిలో ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న సీపీ సుధీర్‌బాబు